# కీర్తన 9

ప్రధా నగాయకునికి..ముత్లబ్బేను అను రాగము మీద పాడదగినది.దావీదు కీర్తన.

నా పూర్ణ హృదయముతో నేను యెహోవాను స్తుతించెదను.యెహోవా, నీ అద్భుతకార్యములన్నిటిని నేను
వివరించెదను
2 మహోన్నతుడా, నేను నిన్ను గూర్చి సంతోషించి హర్షించుచున్నాను. నీ నామమును కీర్తించెదను.
3 నీవు నా పక్షమున వ్యాజ్యెమాడి నాకు న్యాయము తీర్చుచున్నావు. నీవు సింహాసనాసీనుడవై
న్యాయమునుబట్టి తీర్పు తీర్చుచున్నావు
4 కాబట్టి నా శత్రువులు వెనుకకు మళ్లుదురు. నీ సన్నిధిని వారు జోగిపడి నశింతురు
5 నీవు అన్యజనులను గద్దించియున్నావు, దుష్టులను నశింపజేసియున్నావు.
6 శత్రువులు నశించిరి, వారు ఎన్నడు నుండకుండ నిర్మూలమైరి. నీవు పెల్లగించిన పట్టణములు స్మరణకు
రాకుండ బొత్తిగా నశించెను.
7 యెహోవా శాశ్వతముగా సింహాసనాసీనుడై యున్నాడు. న్యాయము తీర్చుటకు ఆయన తమ
సింహాసనమును స్థాపించియున్నాడు.
8 యెహోవా నీతినిబట్టి లోకమునకు తీర్పు తీర్చును. యథార్థతనుబట్టి ప్రజలకు న్యాయము తీర్చును. 9
నలిగినవారికి తాను మహా దుర్గమగును ఆపత్కాలములలో వారికి మహా దుర్గమగును
10 యెహోవా, నిన్ను ఆశ్రయించువారిని నీవు విడిచి పెట్టువాడవు కావు కావున నీ నామమెరిగినవారు నిన్ను
నమ్ముకొందురు
11 సీయోను దాసియైన యెహోవాను కీర్తించుడి, ఆయన క్రియలను ప్రజలలో ప్రచురము చేయుడి.
12 ఆయన రక్తాపరాధమునుగూర్చి విచారణ చేయునప్పుడు బాధపరచుబడువారిని జ్ఞాపకము చేసికొనుము.
వారి మొఱ్ఱను ఆయన మరువడు.
13 నేను నీ కీర్తి అంతటిని ప్రసిద్ధిచేయుచు సీయోను కుమార్తె గుమ్మములలో నీ రక్షణనుబట్టి హర్షించునట్లు,
యెహోవా, నన్ను కరుణించుము
14 మరణద్వారమున ప్రవేశించకుండ నన్ను ఉద్ధరించువాడా, నన్ను ద్వేషించువారు నాకు కలుగజేయు
బాధను చూడుము
15 తాము త్రవ్విన గుంటలో జనములు మునిగిపోయిరి. తాము ఒడ్డిన వలలో వారి కాలు చిక్కుబడియున్నది
16 యెహోవా ప్రత్యక్షమాయెను, ఆయన తీర్పు తీర్చియున్నాడు. దుష్టులు తాముచేసికొనినదానిలో
చిక్కియున్నారు (హిగ్గాయోన్ సెలా.)
17 దుష్టులను దేవుని మరచు జనులందరును పాతాళమునకు దిగిపోవుదురు.
18 దరిద్రులు నిత్యము మరువబడరు. బాధపరచబడువారి నిరీక్షణాస్పదము ఎన్నటికిని నశించదు
19 యెహోవా లెమ్ము, నరులు ప్రబలక పోవుదురు గాక. నీ సన్నిధిని జనములు తీర్పు పొందుదురు గాక.
20 యెహోవా, వారిని భయపెట్టుము. తాము నరమాత్రులమని జనులు తెలిసికొందురు గాక (సెలా)

# Psalms 9

To the chief Musician upon Muthlabben, A Psalm of David.

1 I will praise thee, O LORD, with my whole heart; I will shew forth all thy marvellous works.

2 I will be glad and rejoice in thee: I will sing praise to thy name, O thou most High.

3 When mine enemies are turned back, they shall fall and perish at thy presence.

4 For thou hast maintained my right and my cause; thou satest in the throne judging right.

5 Thou hast rebuked the heathen, thou hast destroyed the wicked, thou hast put out their name for ever and ever.

6 O thou enemy, destructions are come to a perpetual end: and thou hast destroyed cities; their memorial is perished with them.

7 But the LORD shall endure for ever: he hath prepared his throne for judgment.

8 And he shall judge the world in righteousness, he shall minister judgment to the people in uprightness.

9 The LORD also will be a refuge for the oppressed, a refuge in times of trouble.

10 And they that know thy name will put their trust in thee: for thou, LORD, hast not forsaken them that seek thee.

11 Sing praises to the LORD, which dwelleth in Zion: declare among the people his doings.

12 When he maketh inquisition for blood, he remembereth them: he forgetteth not the cry of the humble.

13 Have mercy upon me, O LORD; consider my trouble which I suffer of them that hate me, thou that liftest me up from the gates of death:

14 That I may shew forth all thy praise in the gates of the daughter of Zion: I will rejoice in thy salvation.

15 The heathen are sunk down in the pit that they made: in the net which they hid is their own foot taken.

16 The LORD is known by the judgment which he executeth: the wicked is snared in the work of his own hands. Higgaion. Selah.

17 The wicked shall be turned into hell, and all the nations that forget God.

18 For the needy shall not alway be forgotten: the expectation of the poor shall not perish for ever.

19 Arise, O LORD; let not man prevail: let the heathen be judged in thy sight.

20 Put them in fear, O LORD: that the nations may know themselves to be but men. Selah.